మువ్వన్నెల రెపరెపలు

క్లుప్తంగా

మాజీ ఎంపీపీ అమ్మడమ్మ మృతి


మాజీ ఎంపీపీ అమ్మడమ్మ(ఫైల్)

బొబ్బిలి రూరల్: మండలంలోని చింతాడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తమ్మిరెడ్డి అమ్మడమ్మ(75) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఆమె కుమారుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తమ్మిరెడ్డి దామోదరరావును మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తంతా పరామర్శించారు. అమ్మడమ్మ మృతి పట్ల సంతాపం ప్రకటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకున్నారు.

అవార్డు అందుకున్న వంగర కేజీబీవీ ఎస్ఓ


సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎస్ఓ రోహిణి

వంగర: వంగర కేజీబీవీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ (ఎస్ఓ) బౌరోతు రోహిణి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులు మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు. విజయవాడలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆమె ఈ అవార్డు అందుకున్నారు. పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అవార్డు వచ్చినట్టు ఎస్ఓ తెలిపారు.

పంటల బీమా చేయించుకోవాలి

రేగిడి: రైతులంతా పంటల బీమా చేయించుకోవాలని ఏవో శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని సంకిలి, దేవుదల, అంబకండి గ్రామాల్లో పంటల బీమా నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. రైతులు ఏయే పంటలు సాగు చేస్తున్నారో వన్‌బీ ప్రకారం పొలాల వద్దకే వెళ్లి బీమా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. బీమా చేయించుకుంటే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టం జరిగితే పరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు.

జీవామృతంపై తయారీపై అవగాహన

తెర్లాం: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసిన జీవామృతం వరి పంటకు ఎంతో మేలు చేస్తుందని ప్రకృతి వ్యవసాయం సబ్ డివిజనల్ యాంకర్ లక్ష్మి తెలిపారు. మండలంలోని నందిగాం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ఐసీఆర్‌పీ దమయంతి ఆధ్వర్యంలో జీవామృతం తయారీపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరి పంటకు రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడకుండా జీవామృతం వంటి ఎరువులు వేస్తే ఆరోగ్యవంతమైన పంట, అధిక దిగుబడులు వస్తాయన్నారు.

విగ్రహావిష్కరణ

తెర్లాం: మండలంలోని డి.గదబవలస ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జ్ఞాన సరస్వతి అమ్మవారి విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. భగవాన్ సత్యసాయిబాబా 100వ జయంతి పురస్కరించుకుని, స్థానిక సత్యసాయిబాబా భజన మండలి సభ్యులు పాఠశాల వద్ద ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

యువకుల శ్రమదానం

వంగర: మండలంలోని కొప్పరవలస గ్రామ యువకులు శుక్రవారం శ్రమదానం చేసి, ప్రమాదకరంగా ఉన్న ఓ గొయ్యిని పూడ్చారు. వంగర–పార్వతీపురం రోడ్డులో ఏర్పడిన భారీ గొయ్యిని గ్రావెల్, మట్టితో పూడ్చి ఆ దారిలో ప్రయాణికుల సుఖవంతమైన ప్రయాణానికి మార్గం సుగమం చేశారు. ఈ మేరకు యువకుల మంచి పనిని గ్రామస్తులు అభినందించారు.

మహా చండీయాగం

రాజాం: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని, స్థానిక గాయత్రి కాలనీలోని గాయత్రిదేవి ఆలయంలో మహా చండీయాగం శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీకి చెందిన భక్తులతో పాటు రాజాం పరిసర ప్రాంతాల భక్తులు కూడా ఈ యాగంలో పాల్గొని, దైవం పట్ల తమకున్న భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

రేగిడి: మండలంలోని దేవుదల, రేగిడి, ఉంగరాడమెట్ట ప్రాంతాల్లో ఆలయాల్లో శ్రావణ మాస పూజలు శుక్రవారం నిర్వహించారు. వేకువజాము నుంచే మందిరాలకు చేరుకున్న మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.


సంతకవిటి: నేతాజీ సుభాష్ చంద్రబోస్ వేషధారణలో బాలుడు

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ ప్రాంతాల్లోని సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. అనంతరం బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కల్పించడంలో స్వాతంత్ర్య సమరయోధుల కృషిని కొనియాడారు. ఎంతోమంది మహానుబావుల ప్రాణత్యాగ ఫలితమే మనం ఇప్పుడు అనుభవిస్తున్న స్వేచ్ఛా జీవితమని, ప్రతిఒక్కరూ దేశ స్వాతంత్ర్య సాధనకు అశువులు బాసిన మహనీయుల త్యాగాలను మరువకూడదన్నారు. వారి ఆశయ సాధనకు అనుగుణంగా జీవించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.

–బొబ్బిలి, రాజాం నెట్‌వర్క్


రాజాం: గాంధీజీ వేషధారణలో సోపేరు గ్రామ చిన్నారి


రాజాంలో పంద్రాగస్టు వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, వైఎస్సార్ సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలే రాజేష్


రాజాం: బొద్దాం పీహెచ్‌సీలో జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నర్సింహులు


వంగర: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సుదర్శనరావు, అధికారులు


సంతకవిటి పోలీస్‌స్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న ఎస్ఐ గోపాలరావు


బాడంగి రెవెన్యూ కార్యాలయంలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న తహసీల్దారు సుధాకర్


బాడంగి ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎంపీడీవో రామకృష్ణ తదితరులు


తెర్లాం తహసీల్దారు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ హేమంత్‌కుమార్


బాడంగి జూనియర్ కళాశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ రామారావు, ప్రిన్సిపాల్ విజయకుమారి


రామభద్రపురం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ లక్ష్మణరావు, జెడ్పీటీసీ సరస్వతి


రామభద్రపురం: తహసీల్దారు కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దారు అజురఫీజాన్


బొబ్బిలి: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి


అలజంగి గ్రామ పంటపొలాల్లో జాతీయ జెండాతో దేశభక్తి చాటుతున్న కూలీలు


బొబ్బిలి రూరల్: తహసీల్దారు కార్యాలయం వద్ద జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన, తహసీల్దారు శ్రీను


బొబ్బిలి కోర్టు ఆవరణలో జెండా వందనం కార్యక్రమం


రాజాం సిటీ: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు


రాజాం సిటీ: ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ సులోచన


రాజాం: గురవాం కేజీబీవీలో విద్యార్థినుల పిరమిడ్ ప్రదర్శన


రేగిడి: లింగాలవలస ఉన్నత పాఠశాల విద్యార్థుల పిరమిడ్ విన్యాసం


వంగర: వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణలో తీర్చిదిద్దిన భారతదేశ చిత్రపటం

పంద్రాగస్టు వేడుకల్లోనూ 'పచ్చ'పాతమే!


ఆవేదన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు రమేష్‌నాయుడు, పెదరాములు


జెండా వందనానికి పసుపు చొక్కాతో హాజరైన మాజీ కౌన్సిలర్ వెంకటరావు

బొబ్బిలి: కూటమి ప్రభుత్వ హయాంలో ఏ కార్యక్రమం జరగాలన్నా అది టీడీపీ కనుసన్నల్లోనే జరుగుతోంది. వారిని ఎవరైనా ఎదిరిస్తే రెడ్‌బుక్ రాజ్యాంగం పేరిట బెదిరించడం ఆ పార్టీ ఆనవాయితీగా మారిపోయింది. ఆఖరికి కులమతాలు, రాజకీయ పార్టీలకతీతంగా చేసుకునే పంద్రాగస్టు(స్వాతంత్ర్య) వేడుకల్లోనూ పక్షపాతమే చూపించారు పచ్చబ్యాచ్. స్థానిక పట్టణంలోని పాతబొబ్బిలిలోని శ్రీవేంకటేశ్వర మున్సిపల్ పాఠశాలలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవానికి స్థానిక కౌన్సిలర్లు చోడిగంజి రమేష్‌నాయుడు(వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు), కోట పెదరాములు(వైఎస్సార్ సీపీ రెండో వార్డు కౌన్సిలర్) హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసేందుకు ఉదయం ఏడున్నర గంటలకు పాఠశాలకు వస్తే అప్పటికి ఏర్పాట్లు పూర్తి చేయలేదు. సరేనని చెప్పి కొంత సమయం తర్వాత మళ్లీ వద్దామని వారు అక్కడి నుంచి వెళ్లిపోయి మళ్లీ వచ్చారు. అయినా అప్పటికీ ఏర్పాట్లు పూర్తి కాలేదు. సరే ఏర్పాట్లు అయ్యాక వారే పిలుస్తారులే అని వెనక్కి వెళ్లిన వెంటనే టీడీపీకి చెందిన వార్డు నాయకులతో జెండాను ఎగురవేయించేశారు. ఇలా తమను ఉద్దేశపూర్వకంగా అవమానించారని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రమేష్‌నాయుడు మండిపడ్డారు. ఇలా ఎలా చేస్తారని ప్రధానోపాధ్యాయుడు స్వామినాయుడను నిలదీశారు. ఈ నేపథ్యంలో కొంత వాగ్వాదం జరిగింది. ఆఖరికి ఉపాధ్యాయులు కూడా అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాయడం సరికాదన్నారు. ఇదిలా ఉంటే తహసీల్దారు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బేబీనాయన జెండా ఎగురవేసిన కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ కాకల వెంకటరావు పసుపు చొక్కాతో హాజరుకావడం చూసి అక్కడి వారంతా ఇది టీడీపీ కార్యక్రమమా? దేశభక్తి చాటే కార్యక్రమమా అని అనుకుని, ఇటువంటి కార్యక్రమంలోనూ పచ్చబ్యాచ్ పసుపు పిచ్చి పీక్స్‌కు చేరిందని అభిప్రాయపడ్డారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రాజాం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన వాతావరణం సాధ్యమవుతుందని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని వీఆర్ అగ్రహారం గ్రామంలో చెత్తసేకరణను శుక్రవారం పరిశీలించిన ఆయన.. ఇంటింటి వద్దకు చెత్తసేకరణ బండితో వస్తున్న గ్రీన్ అంబాసిడర్ల చేతికి తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా అందించాలని తెలిపారు. అలాగే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.

గ్రామీణ ప్రాంతాలకూ ఉచిత బస్సులు నడపాలి

- టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు


మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు

రామభద్రపురం: రోడ్డు సౌకర్యం బాగా ఉన్న గ్రామీణ ప్రాంతాలకూ ఉచిత బస్సులు నడపాలని, ఆ విధంగా విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు కోరారు. ఇదే విషయమై ఆయన స్థానిక పీఏసీఎస్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల క్రితం మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపేవారని, రోడ్ల మరమ్మతులకు గురవడంతో అప్పట్లో వాటిని ఆపేశారన్నారు. ఇప్పుడు పలు గ్రామాలకు తారురోడ్లు ఉన్నాయని, అటువంటి గ్రామాలకు బస్సులు నడపాలన్నారు. ఉచిత బస్సు అందుకోవాలంటే గ్రామీణ ప్రాంతాల మహిళలు కొంత దూరం ఆటోలు లేదా ద్విచక్ర వాహనాలపై కొంతదూరం ప్రయాణం చేయాల్సి ఉంటోందన్నారు. గ్రామాలకు కూడా బస్సు సర్వీసులు వస్తేనే ఉచిత బస్సు పథకం మహిళలకు ఉపయోగపడుతుందన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ అధ్యక్షురాలు సీహెచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు వి.తిరుపతిరావు, వి.చంద్ర, డైరెక్టర్ పి.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

రాజాం సిటీ: స్థానిక పట్టణ పరిధిలోని డోలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు సామవేదుల ప్రసాద్ శుక్రవారం నగదు బహుమతి అందజేశారు. ఏటా పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున అందజేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారానికే రాజధానిగా అమరావతి ఎంపిక

- మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: టీడీపీ నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారానికే రాజధానిగా అమరావతిని చంద్రబాబు ఎంపిక చేశారని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు విమర్శించారు. ఇదే విషయమై ఆయన స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఇప్పుడు లోటు వర్షపాతంలోనూ అమరావతి మునిగిపోతోందన్నారు. అటువంటి చోట రాజధాని నిర్మాణం ఎవరి కోసమని ప్రశ్నించారు. చంద్రబాబు తన పార్టీ వారికి లబ్ధి చేకూర్చేందుకే అమరావతిని రాజధానిని చేశారన్నారు. అయితే ఆ ప్రాంతమంతా చిన్న చిన్న వరదలు, వర్షాలకే మునిగిపోతుండడం చూసి, అందరూ ఆశ్చర్యపోతున్నారన్నారు. ఎంతోమంది నిపుణులు, ప్రజలు అక్కడ రాజధాని వద్దని చెప్పినా వినకుండా మొండిగా అక్కడే రాజధాని చేయడం వెనక ఉద్దేశమేమిటో అందరికీ తెలుసన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలోని వివిధ భవనాలు, ఐకానిక్ టవర్లు, వివిధ ప్రభుత్వ విభాగాల నిర్మాణాలకు కేటాయించిన ప్లాట్లన్నీ మునిగి, సముద్రాన్ని తలపిస్తోందన్నారు. పంటలు బాగా పండే ప్రాంతాన్ని ఇలా రాజధాని కోసం ఎంపిక చేసినప్పుడే మెజారిటీ ప్రజానీకం వ్యతిరేకించిందని, అయినా చంద్రబాబు తన అనుయాయులకు రియల్ ఎస్టేట్ వ్యాపార లబ్ధి చేకూర్చేందుకు రాజధాని అక్కడేనని మూర్ఖంగా వెళ్తుండడం దారుణమన్నారు. చిన్న చిన్న వర్షాలకు నీటమునుగుతున్న అమరావతిని సింగపూర్ చేస్తా..మలేషియా చేస్తా.. స్విట్జర్లాండ్ చేస్తానని అందరినీ భ్రమల్లో పడేశారన్నారు. అక్కడ జరుగుతున్న రాజధాని నిర్మాణం ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు మోసాలను గమనించాలని, అమరావతి ప్రాంతం నీటమునిగిన దృశ్యాలు ప్రచురితమైన సాక్షి దినపత్రికను చూపిస్తూ ప్రజలను కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, మున్సిపల్ కౌన్సిలర్ పాలవలస ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.